హెచ్‌జీఏలో సరికొత్త గోల్ఫ్ డ్రైవింగ్ రేంజ్

హైదరాబాద్, ఆట ప్రతినిధి: హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్(హెచ్‌జీఏ)..ప్రపంచ స్థాయి ప్రమాణాలతో సరికొత్త డ్రైవింగ్ రేంజ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. అత్యున్నత స్థాయిలో రూపుదిద్దుకున్న ఈ రేంజ్‌లో గోల్ఫర్లకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు. గోల్ఫ్ క్రీడను మరింత అభివృద్ధి చేసే క్రమంలో హెచ్‌జీఏ..గోల్కొండలో అత్యుత్తమ సాంకేతికతకు తోడు అనుభవజ్ఞులైన కోచ్‌లు, గోల్ఫర్లు తమ ప్రతిభను మరింత మెరుగుపర్చుకునేందుకు రేంజ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. శనివారం జరిగిన గోల్ఫ్ రేంజ్ ప్రారంభ కార్యక్రమంలో హెచ్‌జీఏ అధ్యక్షుడు జయంత్ ఠాగూర్, కార్యదర్శి వందిత్‌రెడ్డి, కెప్టెన్ అజయ్‌రెడ్డి, అసదుల్లా పాషా, విక్రమ్‌దేవ్‌రావు, దయాకర్‌రెడ్డి, ఉమాపతిరెడ్డి, ఉత్తమ్ సింఘాల్, సందీప్‌రాతి, సునీల్ చావ్డా పాల్గొన్నారు.

pnb cards & services limited
(a wholly owned subsidiary of PNB)
కార్పొరేట్ కార్యాలయం: 6వ అంతస్తు, PNB హౌస్, 7-భకాజీ కామా ప్లేస్, న్యూఢిల్లీ-110066
ఇమెయిల్: info@pnbcsl.co.in వెబ్‌సైట్: https://pnbcsl.in

కార్యాలయ ప్రాంగణము కావలెను

PNBCSL ఆఫీసు కోసం లీజు/అద్దె ప్రాతిపదికన కార్పెట్ ఏరియా (250 sqft నుండి 300 sqft) తగిన విధంగా నిర్మించబడి రెడీగా ఉన్న హాల్ తరహా భవనం లక్డీ-కా-పూల్, సైఫాబాద్, హైదరాబాద్/దగ్గరలో గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు, లిఫ్ట్ సౌలభ్యంతో ఉన్న ప్రాంగణం కావలెను. ప్రాంగణమునకు అవసరమైన అన్నిక్లియరెన్స్ సర్టిఫికెట్లు చట్టబద్ధమైన అధికారులనుండి కలిగి ఉండాలి.
5 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువకాలం పాటు దీర్ఘకాలలీజు ప్రాతిపదికన తక్షణమే లీజుకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న ఆసక్తిగల యజమానులు అందుబాటులో ఉన్న తమ ప్రాంగణాన్ని/అటువంటి ప్రాంగణాల యొక్క రిజిస్టర్డ్ పవర్ ఆఫ్ అటార్నీ హెల్పర్‌లు PNBCSL వెబ్‌సైట్ https://pnbcsl.in లో అందుబాటులో ఉన్న సూచించిన ఫార్మాట్‌లో తమ ఆఫర్‌లను పంపవచ్చు. లేదా అదే పనివేళల్లో పై చిరునామా నుండి పొందవచ్చు. పూర్తిచేసిన ఆఫర్‌ను సరైన సంతకం మరియు సీలు వేసి దిగువ సంతకం చేసిన వారికి, పైన పేర్కొన్న చిరునామాకు (తేదీ: 31/08/2024 & 05:00 సా.) లోగా /అంతకు ముందుగా పంపించాలి.
PNBCSL ద్వారా ఎటువంటి బ్రోకరేజీ చెల్లించబడదు. PNBCSL ఎటువంటి కారణాలను తెలుపకుండా తన స్వంత అభీష్టానుసారం ఏదైనా లేదా అన్ని ఆఫర్‌లను అంగీకరించే లేదా తిరస్కరించే హక్కును కలిగి ఉంది.

తేదీ: 03-08-2024
సం/- అధీకృత అధికారి

జీడిమెట్ల పారిశ్రామికవాడలో ఒకరి హత్య

కుత్బుల్లాపూర్, ఆగస్టు 3: రెండు రోజుల క్రితం ఓ వ్యక్తి హత్యకు గురైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యూపీకి చెందిన ముస్తఫా(38) జీడిమెట్ల పారిశ్రామికవాడలో కూలీ పనులు చేసుకుంటున్నాడు. భార్యాభర్తల మధ్య గొడవలు రావడంతో విడిపోయారు. అప్పటి నుంచి ముస్తఫా కూలీ పనులు చేసుకుంటూ ఫుట్‌పాత్‌లపై పడుకొనేవాడు. ఈ క్రమంలోనే ముస్తాఫాకు గౌస్ అనే వ్యక్తితో పరిచయమైంది. వీరిద్దరి మధ్య గొడవలు జరిగి ఒకరినొకరు కొట్టుకోవడంతో ముస్తఫాపై కేసు నమోదై జైలుకెళ్లాడు. కొన్ని రోజుల కిందట బయటకు వచ్చాడు. కాగా శనివారం జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని ఓ పెట్రోల్ బంక్ సమీపంలో చెట్ల పొదల్లో మృతదేహం ఉన్నట్లు స్థానికులు గుర్తించి శనివారం పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బైక్‌ను ఢీకొట్టిన కారు, బాలుడు మృతి

మెహిదీపట్నం ఆగస్టు 3: వేగంగా వచ్చిన కారు బైక్‌ను ఢీ కొట్టడంతో బైక్ పై ఉన్న 7 సంవత్సరాల బాలుడు మృతి చెందగా తండ్రి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇబ్రహీంబాగ్ వైఎస్ఆర్ కాలనీలో రమేశ్, సంగీత దంపతుల కొడుకు సూర్య లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో 1 వ తరగతి చదువుతున్నాడు. శనివారం ఉదయం రమేశ్ తన కుమారుడితో కలిసి బైక్‌పై ఇబ్రహీంబాగ్ నుంచి నెక్నాంపురా వైపు వెళ్తుండగా వేగంగా వచ్చిన కారు బైక్‌ను ఢీకొట్టింది. సూర్య చనిపోగా తండ్రి రమేశ్ గాయాలతో చికిత్స పొందుతున్నాడు. కారు డ్రైవర్‌ను స్థానికులు పట్టుకుని గోల్కొండ పోలీసులకు అప్పగించారు. కేసు దర్యాప్తులో ఉంది.

అద్దెకుంటున్న ఇంటికే కన్నం

నిందితులు బడుగు జ్యోతి, జంపని చైతన్య కుమార్

దుండిగల్,ఆగస్టు 3: ఓ ఇంట్లో పట్టపగలే జరిగిన చోరీని బాచుపల్లి పోలీసులు వారం రోజుల్లోనే ఛేదించారు. అద్దెకుంటున్న ఓ మహిళ తన మరిదితో కలిసి పక్కా ప్లాన్ ప్రకారం దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించిన పోలీసులు ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.14లక్షల విలువ చేసే 20 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. బాచుపల్లి సీఐ ఉపేందర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 30వ డివిజన్ జర్నలిస్ట్స్ కాలనీలో సివిల్ కాంట్రాక్టర్‌గా పని చేస్తున్న గుంటూరు వెంకట్‌రావు తన భార్య రాజ్యలక్ష్మి, ఇద్దరు పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నాడు. కాగా జూలై 26న భార్య రాజ్యలక్ష్మితో కలిసి మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో ఇంటికి వచ్చారు. అయితే బెడ్‌రూంలోని సెల్ఫ్‌లో రూ.600 కనిపించకపోవడంతో రాజ్యలక్ష్మి, బీరువా తెరిచి చూడగా 20 తులాల బంగారు ఆభరణాలు, రూ.90 వేల నగదు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా బాచుపల్లి సీఐ ఉపేందర్‌రావు, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ తిమ్మప్ప, క్రైమ్ టీమ్ సహాయంతో ప్రగతినగర్‌లోని బంగారు షాపు దగ్గర బీట్ నిర్వహిస్తుండగా శనివారం ఉదయం 10గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా ఒక బ్యాగు పట్టుకుని రోడ్డుపై అటు ఇటు తిరుగుతూ కనిపించారు. అనుమానం వచ్చి బ్యాగును చెక్ చేయగా అందులో బంగారు నగలు ఉన్నట్లు గుర్తించారు. పోలీసులు విచారించగా జర్నలిస్ట్స్ కాలనీలోని తాము కిరాయికి ఉంటున్న ఇంట్లోనే బంగారు నగలు దొంగలించినట్లు వారు ఒప్పుకున్నారు. నిందితులు బడుగు జ్యోతి, జంపని చైతన్య కుమార్‌లుగా గుర్తించారు. కేసును ఛేదించిన బాచుపల్లి సీఐ ఉపేందర్‌రావు, డీఐ తిమ్మప్పతో పాటు క్రైం టీం సిబ్బందిని కూకట్‌పల్లి డివిజన్ ఏసీపీ శ్రీనివాసరావు అభినందించారు.

కాస్మొటిక్ ఫార్మా కంపెనీపై దాడులు

రూ.15.41లక్షల ఉత్పత్తులు సీజ్

సిటీబ్యూరో, ఆగస్టు 3 (నమస్తే తెలంగాణ): అనుమతులు లేకుండా కాస్మొటిక్ ఉత్పత్తులను తయారు చేస్తున్న ఓ ఫార్మాకంపెనీపై డీసీఏ అధికారులు దాడులు జరిపారు. డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డీజీ వి.బి.కమలాసన్‌రెడ్డి కథనం ప్రకారం..రంగారెడ్డి జిల్లా, ఫరూక్‌నగర్ మండలం, బూర్గుల గ్రామంలో 'అరూహి హెల్త్‌కేర్ ప్రై.లి.' ముఖ, చర్మ సౌందర్యానికి సంబంధించిన కాస్మొటిక్ ఉత్పత్తులను తయారు చేస్తోంది. అయితే సదరు కంపెనీ సరైన నియమ, నిబంధనలు పాటించకుండా 'గుడ్ మాన్‌ఫ్యాక్చరింగ్ ప్రాక్టీసెస్'(జీఎంపీ)ని విస్మరిస్తున్నట్లు తెలుసుకున్న డీసీఏ అధికారులు గడిచిన మే నెలలో వెంటనే ఉత్పత్తులను తయారు చేయడం నిలిపివేయాలంటూ అరూహి హెల్త్‌కేర్ కంపెనీకి 'స్టాప్ ప్రొడక్షన్ ఆర్డర్'ను జారీచేశారు. ఆదేశాలకు విరుద్ధంగా సదరు కంపెనీ ఉత్పత్తులను తయారు చేస్తోంది. ఈ మేరకు శనివారం డీసీఏ అధికారులు కంపెనీపై దాడులు జరిపారు. ఈ దాడుల్లో రూ.15.41లక్షల విలువ చేసే కాస్మొటిక్ ఉత్పత్తులను సీజ్ చేశారు. ఈ దాడుల్లో రంగారెడ్డి జిల్లా డీసీఏ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాద్, మహేశ్వరం డ్రగ్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీజ్ చేసిన జేసీబీలు

ప్రభుత్వ స్థలం కబ్జాకు యత్నం

ముగ్గురు జేసీబీ డ్రైవర్లు అరెస్ట్

శంషాబాద్ రూరల్, ఆగస్టు 3 : శంషాబాద్ పట్టణంలో కోట్ల రూపాయల విలువైన హెచ్ఎండీఏ భూములను కబ్జా చేసేందుకు యత్నించగా పోలీసులు రంగప్రవేశం చేయగా కబ్జా దారులు పారిపోయారు. సీఐ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన షాదాబ్, ఖలీద్ అనే ఇద్దరు వ్యక్తులు శంషాబాద్ పట్టణంలోని 725 సర్వే నంబర్‌లోని భూమిలో ఎలాంటి అనుమతిలేకుండా నిర్మాణాలను కూల్చివేస్తుండగా హెచ్ఎండీఏ సైట్ అధికారి క్రాంతి ఫిర్యాదు మేరకు ఘటన స్థలానికి వెళ్లగా వారు పారిపోయినట్లు తెలిపారు. ముగ్గురు డ్రైవర్లు ఎండీ రషీద్, నిసార్, ముత్యాల నందును అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. మూడు జేసీబీలను సీజ్ చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

నకిలీ బంగారం తాకట్టు పెట్టి మోసం

వెంగళరావునగర్, ఆగస్టు 3 : నకిలీ బంగారాన్ని తాకట్టు పెట్టి రుణం తీసుకుని బ్యాంకును బురిడీ కొట్టించాడు ఓ మోసగాడు. పోలీసుల కథనం ప్రకారం.. వెంగళరావునగర్‌లో ఈఎస్ఏఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఉంది. ఇదే ప్రాంతంలో ఉండే వల్లూరి ప్రదీప్ చౌదరి 32 గ్రాముల రెండు ఉంగరాలను ఏడాది క్రితం తాకట్టు పెట్టి రూ.1.18 లక్షల రుణాన్ని తీసుకున్నాడు. ఈ నెల 5వ తేదీన రుణం రెన్యూవల్ గడువు ఉంది. తాకట్టు పెట్టిన అతడు బ్యాంకును సంప్రదించకపోయేసరికి ఆ ఆభరణాలను వేలం వేసి విక్రయించాలని బ్యాంక్ నిర్ణయించింది. తనిఖీల్లో తాకట్టు పెట్టిన ఆభరణాలు నకిలీవని తేలింది. అసలుతో పాటు వడ్డీ డబ్బులను కూడా చెల్లించకుండా బ్యాంక్ ను ప్రదీప్ చౌదరి మోసగించినట్లు బ్రాంచ్ మేనేజర్ పురుషోత్తం రెడ్డి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 309 మంది పట్టివేత

సిటీబ్యూరో, ఆగస్టు 3 (నమస్తే తెలంగాణ): మద్యం మత్తులో వాహనాలు నడిపితే జరిగే పరిణామాలపై ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన, ఎంత జరిమానా, జైలు శిక్షలు విధించిన మందుబాబుల ప్రవర్తనలో మార్పు రావడం లేదు. ఈ క్రమంలోనే మద్యం మత్తులో వాహనాలు నడిపేవారిపై సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో ఒక్క రోజులోనే 309 మంది పట్టుబడ్డారు. 261మంది ద్విచక్రవాహనదారులు, 11మంది త్రి చక్రవాహనదారులు, 36మంది నలుగు చక్రాల వాహనదారులు, ఒకరు భారీ వాహనదారుడు పట్టుబడిన వారిలో ఉన్నట్లు తెలిపారు. పట్టుబడిన వారిలో 33మందికి బీఏసీ(బ్లడ్ ఆల్కాహాల్ కాన్‌సంట్రేషన్)రేంజ్ 200ఎంజీ/100ఎంఎల్ నుంచి 550ఎంజీ/100ఎంఎల్ మధ్య ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. నిందితులను కోర్టులో హాజరుపర్చామని పోలీసులు తెలిపారు.

అప్పు చెల్లించమన్నందుకు హత్య

తల్లీకొడుకు అరెస్ట్

నర్సమ్మ (ఫైల్)

మన్సూరాబాద్, ఆగస్టు 3: అప్పుగా తీసుకున్న డబ్బులు ఇవ్వమని అడిగినందుకు మహిళను దారుణంగా హత్య చేసిన సంఘటన ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్బీనగర్, భరత్‌నగర్ ఫేజ్-2లో పత్తి నర్సమ్మ(50) వడ్డీ వ్యాపారం చేస్తుంటుంది. భద్రాచలం, సీతారంనగర్ కాలనీకి చెందిన సరోజ భర్త శ్రీరాంరెడ్డి, కుమారుడు శివారెడ్డితో కలిసి భరత్‌నగర్ కాలనీ ఫేజ్-2లో నివాసముంటుంది. సరోజ కూలీ పని చేయగా ఆమె కుమారుడు శివారెడ్డి మేస్త్రి. అవసరాల నిమిత్తం పత్తి నర్సమ్మ వద్ద ఆరు నెలల క్రితం సరోజ రూ. 20 వేలు అప్పుగా తీసుకుని రూ. 4 వేలు చెల్లించింది. మిగతా రూ. 16 వేలు ఇవ్వాలని అడిగేందుకు శుక్రవారం సాయంత్రం సరోజ ఇంటికి నర్సమ్మ వచ్చింది. డబ్బుల విషయంలో ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. విషయాన్ని సరోజ తన కుమారుడు శివారెడ్డికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చింది. డబ్బులు ఇచ్చి తీరాలని ఒత్తిడి తేవడంతో సరోజ, శివారెడ్డి నర్సమ్మను సుత్తి, ఐరన్‌రాడుతో విచక్షణ రహితంగా కొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మృత దేహాన్ని ఈ మధ్యనే ఖాళీ చేసిన ఓ గదిలోకి మార్చారు. ఇంట్లో పడిన రక్తపు మరకలను తూడ్చి కేసును పక్కదోవ పట్టించేందుకు యత్నించారు. గొడవ విషయాన్ని శివారెడ్డి తన మిత్రుడైన రమేశ్‌కి తెలిపాడు. రమేశ్ ఎల్బీనగర్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. నర్సమ్మ హత్యకు కారకులైన సరోజ ఆమె కుమారుడు శివారెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

వ్యక్తిపై కత్తితో దాడి.. తీవ్ర గాయాలు

మన్సూరాబాద్, ఆగస్టు 3: మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించిన విషయంలో తలెత్తిన గొడవలో ఓ వ్యక్తిపై కత్తితో దాడి చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్బీనగర్, భరత్‌నగర్ ఫేజ్-2లో ఆకారపు కళ భర్తతో కలిసి ఉంటుంది. అదే కాలనీకి చెందిన హన్మంతు శుక్రవారం రాత్రి 9:30 గంటల సమయంలో ఒంటరిగా ఉన్న కల ఇంటికి వచ్చి అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఆమె ప్రతిఘటించి అరవడంతో గొడవ జరిగింది. విషయం పక్క వీధిలో ఉంటున్న హన్మంతు మామ రమావత్ శంకర్‌కు తెలియడంతో అక్కడికి వెళ్లాడు. కళ, హన్మంతు, శంకర్‌తో తీవ్ర వాగ్వాదం జరిగింది. అక్కడికి చేరుకున్న కల సోదరుడు దేవరాజ్ వంట గదిలోకి వెళ్లి చాకు తీసుకు వచ్చి శంకర్ మెడపై పొడిచాడు. తీవ్రంగా గాయపడిన శంకర్‌ను కొత్త పేటలోని సాయి సంజీవిని దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం నగరంలోని గాంధీ దవాఖానకు తరలించారు. హన్మంత్, శంకర్ తమపై దాడి చేశారంటూ కళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బియ్యం, గోధుమలు విక్రయిస్తున్న ముగ్గురు అరెస్ట్

సిటీబ్యూరో, ఆగస్టు 3 (నమస్తే తెలంగాణ): అక్రమంగా పీడీఎస్ బియ్యం, గోధుమలు తక్కువ ధరకు కొనుగోలు చేసి అధిక ధరకు విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు భవానీనగర్ పోలీసులతో కలిసి పట్టుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైవీఎస్ సుదీంద్ర కథనం ప్రకారం..షేక్ రషీద్ తన కుమారుడైన అయాజ్‌తో కలిసి సులభంగా డబ్బు సంపాదించేందుకు పీడీఎస్ బియ్యం, గోధుమల వ్యాపారం చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో రేషన్ కార్డు దారుల నుంచి కిలో రూ.12చొప్పున బియ్యం, గోధుమలను కొనుగోలు చేసి, తిరిగి వాటిని పీడీఎస్ డీలర్‌లైన భవానీనగర్‌కు చెందిన షేక్ సాబేర్, నవాజ్, మహారాష్ట్రకు చెందిన నవాజ్‌లకు కిలో రూ.20 చొప్పున విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు భవానీనగర్ పోలీసులతో కలిసి తండ్రీకొడుకులను అరెస్టు చేశారు. మరో కేసులో కిరాణా దుకాణం నడుపుతున్న అక్తర్ రేషన్ డీలర్లు, కార్డుదారుల వద్ద నుంచి తక్కువ ధరకు బియ్యం, గోధుమలు కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నాడు. పోలీసులు అక్తర్ దుకాణంపై దాడిచేసి అరెస్టు చేశారు. ఈ ముగ్గురు వ్యక్తుల వద్ద నుంచి రూ.2.97లక్షల విలువ చేసే 102 క్వింటాళ్ల బియ్యం, 31.10క్వింటాళ్ల గోధుమలను సీజ్ చేశారు.

51 మంది ఖైదీలకు విముక్తి

చర్లపల్లి, ఆగస్టు 3 : చర్లపల్లి కేంద్ర కారాగారంలో శనివారం జైలు అదాలత్ నిర్వహించి పలువురు ఖైదీలకు సంబంధించి కేసులను పరిష్కరించారు. ఎల్బీనగర్ ఆరో మెట్రోపాలిటిన్ జడ్జి సాయిశరత్, తొమ్మిదవ అడిషనల్ మెట్రోపాలిటిన్ జడ్జి దిలీప్‌కుమార్ నాయక్, నాల్గో ఏజేసీజే, నాల్గో ఏఎంఎం జడ్జి నిష్కా పాత్రుడు ఆధ్వర్యంలో మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా పరిధిలోని 70మంది ఖైదీల కేసులను విచారించి 39 మంది ఖైదీలకు విముక్తి కల్పించారు. రంగారెడ్డి జిల్లా పరిధిలో 14 కేసులను విచారించి 12 మంది ఖైదీలకు విముక్తి కల్పించారు. కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ సంతోష్‌కుమార్ రాయ్, డిప్యూటీ సూపరింటెండెంట్లు, జైలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

జూబ్లీహిల్స్, ఆగస్టు 3 : ఆపరేషన్ ధూల్‌పేట్‌లో భాగంగా శనివారం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వీబీ కమలాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎక్సైజ్ సూపరింటెండెంట్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో 5.068 కేజీల గంజాయిని శనివారం పట్టుకున్నారు. జియాగూడ, పురానాపూల్, కుమ్మరివాడ, ధూల్‌పేట్ ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీల్లో 2.550 కేజీలు, నాంపల్లి, మాదాపూర్, గచ్చిబౌలి, అత్తాపూర్, నానల్ నగర్ తదితర ప్రాంతాల్లో 2.518 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల్లో కుమ్మరివాడి ప్రాంతానికి చెందిన నిఖిల్ కుమార్, అఖిలేశ్ సింగ్, జియాగూడకు చెందిన అరుణ్ రావు, అమీశ్, ఆశిశ్, గణేశ్, సాయికుమార్‌లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. దాడులలో పాల్గొన్న ఎక్సైజ్ సీఐలు మధుబాబు, గోపాల్, ఎమ్మార్పీ చంద్రశేఖర్, భాస్కర్ రెడ్డి, ఉమామహేశ్వర రావు, సాయి కిరణ్, అజీజ్, ప్రకాశ్, మహేశ్, రాకేశ్‌లను డైరెక్టర్ అభినందించారు.

లిక్కర్ స్వాధీనం..: ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో సికింద్రాబాద్ ప్రాంతంలోని స్నేహ చికెన్ సెంటర్ సమీపంలో డిఫెన్స్‌కు సంబంధించిన వివిధ రకాలకు చెందిన 30 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ అమ్మకాలు జరుపుతున్న ఈ ప్రాంతాల్లో దాడులు నిర్వహించి రూ.65 వేల విలువైన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు అమ్మకాలు చేస్తున్న కృష్ణారెడ్డి అనే వ్యక్తిపై కేసు నమోదుచేసినట్లు తెలిపారు.

బాలిక కిడ్నాప్

అబిడ్స్, ఆగస్టు 3 : అభం శుభం తెలియని ఒకటో తరగతి చదువుతున్న ఓ చిన్నారి అనుమానాస్పద స్థితిలో అదృశ్యమైన ఘటన అబిడ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ రాజగోపాల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బేగంబజార్ ఛత్రి ప్రాంతానికి చెందిన ప్రియాంక తన సోదరుడి కుమార్తె ప్రగతిని తీసుకుని శనివారం మధ్యాహ్నం కట్టెలమండిలోని పుట్టింటికి వచ్చింది. అదే సమయంలో చిన్నారి ప్రగతి కట్టెలమండిలోని ముత్యాలమ్మ ఆలయంలో ఆడుకునేందుకు ఇంటినుంచి బయటకు వెళ్లింది. ఆమెతో పాటు ప్రియాంక సోదరి కుమారుడైన వృత్తిక్ కూడా వెళ్లాడు. సాయంత్రం వృత్తిక్ ఇంటికి తిరిగిరాగా.. ప్రగతి కనిపించలేదు. వెంటనే కుటుంబ సభ్యులు ఆలయ పరిసరాల్లో గాలించిన లాభం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా పోలీసుల విచారణలో బాలిక కిడ్నాప్ అయినట్లు సీసీ టీవీ పుటేజీ ద్వారా ప్రాథమికంగా నిర్ధారణ అయింది. గుర్తు తెలియని వ్యక్తి బాలికకు చాక్లెట్ ఇప్పిస్తానని ఆశచూపి తనవెంట తీసుకెళ్లినట్లు అఫ్జల్‌గంజ వైపునకు తీసుకెళ్లినట్లు.. అటునుంచి శంషాబాద్‌కు తీసుకెళ్లినట్లు గుర్తించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-325893

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-325883

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325884

TOURS & TRAVELS

★మహదేవ టూర్స్: 20/07 - చార్‌ధామ్ 14 క్షేత్రాలు రూ. 30 వేలు; 02/09 - కార్తీకంలో కాశీ 14 క్షేత్రాలు స్లీపర్ బస్ యాత్ర రూ. 25 వేలు; 25/09 - రామేశ్వరం 22 క్షేత్రాలు రూ. 18,500/-. Ph: 9908844377. NT-332607

OLD AGE HOME

★త్రినేత్ర హోంకేర్: వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను, వంట/ఇంటి పని 24 గంటలు చూసుకోవడానికి మీ ఇంటివద్దనే కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. Ph: 7396857799 / 7396753377. NT-325772

★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్. ఉప్పల్ మరియు ECIL-కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-331709

PLOT FOR SALE

★DTCP RERA Approved ఓపెన్ ప్లాట్స్ నియర్ యాదాద్రి, ఆలేరు, కొలనుపాక, జస్ట్ 6 లక్షలు మాత్రమే. రిసార్ట్స్ మెంబర్‌షిప్ ఫ్రీ. 6304274859. NT-339533

★800 Sq.yards (East & West Facing) Sale in Sanctum at Chevella. (Owner) Facing 80 Ft. Road. Phone: 7893218886, 8125590714. NT-331655

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఅవుట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రస్ట్‌తో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-333829

PLOT FOR SALE

★క్లియర్ టైటిల్ కలిగిన HMDA & DTCP & RERA అప్రూవ్డ్ కలిగిన ప్లాట్స్ & రిసార్ట్ ప్లాట్స్ కొనుగోలు కస్టమర్స్ గారికి ఇదే మా ఆహ్వానం. 7981217883. NT-339538

★కొండమడుగు నాగినేనిపల్లి విలేజ్ ఎయిమ్స్ నుండి 5 మినిట్స్ జర్నీలో 100 ఫీట్ రోడ్‌కి ఫార్మ్‌ల్యాండ్ & కాటేజెస్ per మంత్ 8 వేలు రెంటల్ ఇన్‌కమ్. 121 Sq.yds., 242 Sq. yds. (మార్కెటింగ్ పర్సన్స్ కావలెను) సంప్రదించండి: 8106173322, 8367482483. NT-339539

★శ్రీశైలం హైవే ఫార్మాసిటీకి అతి దగ్గర కడ్తాల్ దగ్గరలో DTCP అప్రూవ్డ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్లు కలవు. Ph: 9603849814, 6305680989. NT-326015

★TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ సైట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్. Ph: 7569805677. NT-327662

★Shankarpally R1 Zone Semi Commercial 2600 Sq.yds per Sq.yard 55000, 40 Feet Road. Ph: 9347768712, 8008007786. NT-98023

★వరంగల్ హైవే, భువనగిరి బైపాస్ ఆనుకుని వివేరా హోటల్‌కి అతి సమీపంలో HMDA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్స్ కలవు. ఆల్ డెవలప